నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024 : పేజీలు 8

# పెట్రోల్ బంకును ప్రారంభించిన టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి




బద్వేలు, మేజర్‌న్యూస్ : పట్టణంలోని మైదుకూరు రోడ్లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ముఖ్య అతిథిగా పాల్గొని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో రితీష్ రెడ్డి నీ ఆహ్వానించి పుష్పగుచ్చం అందించిన అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట నరసింహారెడ్డి బద్వేల్ గోపవరం మండలం తాసిల్దార్లు పాల్గొన్నారు. పెట్రోల్ బంక్ ప్రోటోకాల్ వివాదం వల్లఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ సీఐ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు . ఎట్టకేలకు పెట్రోల్ ప్రారంభోత్సవం కావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. బద్వేల్ పట్టణ నడిబొడ్డు న మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకు వాహనదారులకు అందుబాటులో ఉండే విధంగా నిర్మాణం చేపట్టారన్నారు మున్సిపాలిటీ నిర్వహించి పెట్రోల్ బంక్ కావడంతో మున్సిపాలిటీ అభివృద్ధికి మరియు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుందని ప్రజలు ఆనందం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి మిత్తి కాయల రమణ ఏసియన్ అధినేత రాగి మానుప్రతాప్ కుమార్ తదితర టిడిపి కార్యకర్తలు ప్రారంభోత్స వం కార్యక్రమంలో పాల్గొన్నారు

## పేదల ఆకలి తీర్చడమే టిడిపి లక్ష్యం

**రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు**

4లో

# నారా లోకేష్‌తో పంతగాని భేటీ

## ఆత్మీయ పలకరింపు, భవిష్యత్తుపై భరోసా త్వరలోనే తీపి కబురు



అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్ రాష్ట్ర మంత్రి, టిడిపి యువనేత నారా లోకేష్‌ను గురువారం ఉండవల్లిలో టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆత్మీయ పలకరింపులతో ఆలింగణం చేసుకుని, క్షేమమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఏమన్నా ఎలా ఉన్నావ్ అని లోకేష్ పలకరించగా కొంచెం ఎనర్జీ తగ్గింది,మిమల్ని చూస్తే ఎనర్జీ వస్తుంది అని వచ్చా అని పంతగాని తెలపగా ఎనర్జీ తో పాటు మీకు అన్ని విధాలా అండగా ఉండే బాధ్యత నాది అని లోకేష్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పంతగాని నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ తమ యువ నేత నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని, భవిష్యత్తులో టిడిపిలో యువ నాయకుల 7లో



## ప్రశాంతంగా ఉద్యోగుల బదిలీల కౌన్సిలింగ్




కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :కడప నగరంలో గురువారం కమిషనర్ వై.ఓ.నందన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగుల కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది.కడప జిల్లా అర్బన్ సచివాలయాల ఉద్యోగుల బదిలీల కౌన్సిలింగ్ కార్యక్రమం కడప నగరపాలక సంస్థ మీటింగ్ హాల్‌లో జరిగింది. కమిషనర్ గారు మాట్లాడుతూ, పరస్పర, వేకెన్సీ బదిలీల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు కడప అర్బన్ కమిషనర్లు హాజరై, సచివాలయ హెూదాల ప్రకారం కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరపాలక సిబ్బంది సపోర్టింగ్ స్టాఫ్ సహాయంతో వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టారు. మోనిటరింగ్ మరియు వెరిఫికేషన్ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించడమైంది. కౌన్సిలింగ్ ఆఫీసర్లు కూడా కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు. కౌన్సిలింగ్ శాంతి యుత వాతావరణంలో విజయవంతంగా జరిగింది.

## స్వచ్ఛత హి సేవకార్యక్రమంపై ప్రతిజ్ఞ



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం కమిషనర్ వై. ఓ. నందన్ సారథ్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప నగరపాలక సంస్థ మరియు మున్సిపల్ మెయిన్ స్కూల్ విద్యార్థులతో కలిసి స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రతిజ్ఞలో భాగంగా కమిషనర్ ప్రొద్దుటూరు, కమలాపురం, ఎర్రగుంట్ల ప్రాంతాల అధికారులతో పాటు, కడప నగరపాలక శాఖాధిపతులు, సిబ్బంది పాల్గొని స్వచ్ఛతకు సంబంధించిన కర్తవ్యాన్ని గుర్తు చేసుకున్నారు. "నేను ప్రతిజ్ఞ చేస్తున్నాను, స్వచ్ఛత కోసం నా కర్తవ్యాన్ని నిర్వర్తిస్తాను. నేను నా పరిసరాలను శుభ్రంగా ఉంచుతాను. ఇతరులను కూడా స్వచ్ఛతను పాటించడానికి ప్రోత్సహిస్తాను. మన గ్రామాలు, పట్టణాలు, నగరాలు శుభ్రంగా ఉండేందుకు కృషి చేస్తాను. ఈ 'స్వచ్ఛతా హీ సేవ' ఉద్యమంలో భాగస్వామ్యం అవుతాను. ఈ సందర్భంగా, కమిషనర్ వై. ఓ. నందన్ గారు ఉద్యోగులందరికి వారి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించి, స్వచ్ఛత హి సేవ యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రొద్దుటూరు కమిషనర్, కమలాపురం కమిషనర్, ఎర్రగుంట్ల కమిషనర్, అదనపు కమిషనర్ కే రాకేష్ చంద్రం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణస్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి , సిటీ ప్లానర్ సూరజ్ , మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ , సి ఎం ఎం హరి ప్రసాద్,నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమమద్యంపై కొనసాగుతున్న దాడులు

### కొర్రపాడులో 30 మద్యం బాటిళ్లు స్వాధీనం




రాజుపాళెం, మేజర్‌న్యూస్ : గ్రామాల్లో అక్రమ మద్యం అమ్మకాలపై రాజుపాళెం ఎస్.ఐ. కె. వెంకటరమణ కొరడాఝుళిపిస్తున్నారు. ఇటీవల కాలంలో బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ అక్రమ మద్యం అమ్మకాలపై దృష్టి సారించి కేసులు నమోదు చేస్తున్నారు. గురువారం కొర్రపాడు గ్రామంలో అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న చీలి సుబ్బరాయుడు వద్దనుండి 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేశారు

## జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం



పులివెందుల, మేజర్‌న్యూస్ : జేఎన్టీయూ పులివెందుల విశ్వ విద్యాలయం 2024- 2025 కొత్త విద్యా సంవత్సరానికి ప్రవేశం పొందిన మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ ప్రోగ్రాం ను నిర్వహించింది. మొదటగా ఉదయం 10 గంటలకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అరుణకాంతి మరియు వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుబ్బారెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ కళాశాల 2006వ సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారిచే ప్రారంభించబడినది. ఈ కళాశాల విద్యార్థులు కళాశాల వనరులను ఉపయోగించుకొని, బాగా చదువుకుని తద్వారా కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కనికరంలేని లక్ష్యాన్ని నిర్దేశించడం, కృషి, అంకితభావం, దృఢ సంకల్పంతో ప్రతికూల పరిస్థితుల్లో కూడా తమ కెరీర్‌లో గొప్ప ఎత్తులను ఎలా చేరుకోవాలో విద్యార్థులను ప్రేరేపించారు.అలాగే వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుబ్బారెడ్డి మొదటి సంవత్సరం విద్యార్థులకు సంబంధించిన ఆర్-23 రెగ్యులేషన్ యొక్క సిలబస్, కళాశాల క్రమశిక్షణ మరియు ఇంజనీరింగ్ విద్యపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని డిపార్ట్మెంట్లకు చెందిన విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టలను మెరుగుపరచాలి

### రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్




రాజుపాళెం,మేజర్‌న్యూస్: అరకొర వసతులతో ఉన్న సంక్షేమ హాస్టలను మెరుగు పరిచి ఇప్పుడున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు జగన్ డిమాండ్ చేశారు. గురువారం హాస్టల్ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలని మం డల కేంద్రమైన రాజుపాళెంలోని సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం వద్ద నిర సన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో మెస్ ఛార్జీల నిధులు విడుదల చేయాలన్నారు. నిధులు అందకపోవటంతో సంక్షేమ హాస్టల్లో వార్డెన్లు అప్పులు చేసి సరుకులు కొనాల్సి వస్తుందన్నారు. ఇప్పుడున్న నిత్యవసర, కూరగాయల ధరలకు అనుగుణంగా ఒక్కో విద్యార్థికి నెలకు రూ. 2,000 నుంచి 2500 వేల వరకు మెస్ చార్జీలను కేటాయించడం వల్ల నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు వీలు పడు తుందన్నారు. గత మూడేళ్లుగా కాస్మోటిక్ చార్జీలను విద్యార్థులకు అందించలేదన్నారు. కొన్నిచోట్ల అద్దె భవనాలలో అరకొర వసతులతో సంక్షేమ సంక్షేమ వసతి గృహాలు నడుస్తున్నాయన్నారు. హాస్టల్లో విద్యార్థులు క్రింద నిద్రించకుండా మంచాలు ఏర్పాటు చేయాలన్నారు. మంచి వసతులతో కూడిన భవనాలను నిర్మించి స్టోర్ బియ్యం స్థానంలో సన్న బియ్యంతో మెనూ అందించాలన్నారు. ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులను భర్తీ చేసి ప్రతి సంక్షేమ వసతి గృహాల వద్ద నైట్ వాచ్మెన్ నియ మించి విద్యార్థులకు రక్షణ కల్పించాలన్నారు సంక్షేమ శాఖ మంత్రి రాష్ట్ర ప్రభు త్వం సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా కృషిచేసి వాటికి అందించాల్సిన నిధులను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజలకు,పర్యావరణానికి హానికలిగించే నల్ల కార్బన్ పౌడర్ డంప్‌ను తొలగించాలి : డివైఎఫ్‌వై

జమ్మలమడుగు రూరల్ మెజర్ న్యూస్:స్థానిక ముద్దనూరు రోడ్డు నందు ముతబడిన బ్రహ్మణి స్టీల్ ఫ్యాక్టరీ వెనుక భాగం నందు కొండలలో భారీ స్థాయిలో ప్రజలకు,పర్యావరణానికి హానికరమైన నల్ల కార్బన్ పౌడర్ ను డంప్ చేయడం జరుగుతుందని అటవీశాఖ,రెవెన్యూ శాఖ అధికారులు ఇటువంటి హానికరమైన డంప్‌లను తొలగించి ప్రజలు,పర్యావరణానికి మేలు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్‌వై యువజన సంఘం డిమాండ్ చేస్తుందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. జమ్మలమడుగులో స్థానిక ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఒక వైపు ప్రభుత్వం మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి అని చెబుతుంటే ఇక్కడ మాత్రం కొంతమంది పర్యావరణానికి హాని కలిగించే పనులు జరుగుతున్నాయని అన్నారు.నల్ల కార్బన్ పౌడర్ ఎక్కడినుండో ఇక్కడికి తెచ్చి భారీ స్థాయిలో డంప్ నిర్వహించడం దారుణం అన్నారు.ముఖ్యంగా దీనికి ఏ అ ది. కా ం ు ల ు అనుమతులు ఇచ్చారో ఎవరికి తెలియదు అన్నారు.అనుమతులు లేకుండా ఇలాంటి చర్యలకు భారీ స్థాయిలో నల్ల కార్బన్ పౌడర్ ను డంప్ చేస్తుంటే అధికారులు




ఏమి చేస్తున్నారు అన్నారు.ప్రజలకు,పర్యావరణానికి ప్రమాదకరమైన ఈ నల్ల కార్బన్ డంప్ నీ అధికారులు తొలగించాలని పర్యావరణ పరిరక్షణ కు పాటుపడాలని డి వై ఎఫ్ వై గా డిమాండ్ చేస్తున్నాము అన్నారు.సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్,మధు పాల్గొన్నారు.

# బీజేపి గద్దె దిగేవరకు ఉద్యమం ఆగదు

### రాహుల్ గాంధీకి భేషరతుగా క్షమాపణ చెప్పాలి – జిల్లా అధ్యక్షురాలు ఎన్‌డి. విజయ జ్యోతి

కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: కేంద్ర బిజెపి ప్రభుత్వం గద్దె దిగేవరకు ఉద్యమం ఆగదని తమ కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్లమెంట్ ప్రతి పక్ష నేత, రాహుల్ గాంధీకి బిజెపి భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పాత రిమ్స్ దగ్గర ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు టి.కే. అఫ్జల్ ఖాన్ ఆద్వర్యంలో బారీ నిరసన కార్యక్రమం చేపట్టారు ఇందులో ముఖ్య అతిథిగా హాజరైన విజయ జ్యోతి బిజెపి ప్రభుత్వం, ఆపార్టీ నేతలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు శివ సేన బిజెపి నాయకులు రాహుల్ గాంధీని చంపాలని వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు బిజెపి, శివ సేన నాయకులు ఇంత ఆటవికంగా మాట్లాడుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, అమిత్ షాలు పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు ఎందుకంటే ఇదంతా వారిద్దరి డైరెక్షన్ లోనే జరుగుతోం దని నిప్పులు చెరిగారు. ఇలాంటి మాటలను, బిజెపి దుర్మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని చెప్పారు విద్వేష పూరిత మాటలపై న్యాయ స్థానాలు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు దేశంలో ఎవరు తీవ్రవాదులు- ఏది తీవ్ర వాదం అనేది ప్రజలు తెలుసు కుంటు న్నారని చెప్పారు దేశంలో అట్టడుగు వర్గాల వారు 90 శాతం మంది ప్రజలు ఉన్నారని వారికి అభివృద్ధి లో వాట లేదా అని రాహుల్ గాంధీ ప్రశ్నించడం తీవ్రవాదమా ? అని హితవు పలికారు. అంతే కాకుండా అందరికీ సమాన అవకాశాలు ఉండాలని చెప్పడం తీవ్ర వాదమా? అని ప్రశ్నించారు- ఏది తీవ్రవాదమో బీజేపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు అనంతరం అఫ్జల్ ఖాన్ మాట్లాడుతూ బిజెపి అరాచక



మతోన్మాద పార్టీ అనడానికి ఇది నిదర్శనం కాదా? ప్రశ్నించారు అణగారిన వర్గాలను తొక్కాలని బీజేపీ చూస్తోందని విమర్శించారు ఈ దేశంలో రిజర్వేషన్లకు గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదన్నారు బీజేపీ రాహుల్ గాంధీకి భయపడుతోందని చెప్పడానికి ఇలాంటి మాటలే ఉదాహరణ అని చెప్పారు అనంతరం జిల్లా ఎస్పీ కి వారు పిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి ప్రధాన కార్యదర్శి, అబ్దుల్ సత్తార్, పులివెందుల నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి ధ్రువ కుమార్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి జకరయ్య, పిసిసి ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వారు కృష్ణారెడ్డి, గంగయ్య, పిడి సంజయ్ కాంత, హరిప్రసాద్, సుశీల్ కుమార్, పుల్లయ్య, శ్యామలమ్మ, వెంకటరమణ, ఆసిఫ్ ఖాన్ కుళ్లాయప్ప హమీద్, రహమతుల్లా ఖాన్, హబీబుల్లా, పెనుబాల విక్కి, అరుణ్ కుమార్ సాయి షేక్ కమల్ భాష తదితరులు పాల్గొన్నారు

## రామాలయానికి మైక్ సెట్ బహూకరణ



రాజంపేట రూరల్,మేజర్ న్యూస్ రాజంపేట మండలం పెద్దకారం పల్లె పంచాయతీ లోని అరుంధతివాడ రామాలయంనకు భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సాయి లోకేష్ మైక్‌సెట్ ను బహుకరించారు.నాలుగు రోజులు క్రితం గ్రామంలో బాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగినది ఆ సందర్భముగా గ్రామస్తులు తమ ఆలయమునకు మైక్ సెట్ కావాలని సాయి లోకేష్‌నీ అభ్యర్థించినారు. అందుకు వెంటనే స్పందించి సాయి లోకేష్ నేడు గ్రామానికి విచ్చేసి ప్రజల సమక్షంలో సర్పంచ్ అచ్చమ్మకి అప్పజెప్పినారు. ఐదు రోజుల్లోనే గ్రామానికి స్వయంగా వచ్చి మైక్ సెట్ ఇవ్వడమే గాక, మంచినీటి కోసం వాటర్ ప్లాంట్ స్మశానానికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి తాను ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినందుకు గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపి నారు. కార్యక్రమంలో సర్పంచ్ అచ్చమ్మ, భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రభావతి, సురేష్ రాజు, సునీత, వెంకటసుబ్బమ్మ, ప్రసాద్ రెడ్డి, షబ్బీర్‌అహ్మద్, కుమార్ రాజా పాల్గొన్నారు.

## వరద బాధితులకు ధాత్రి పౌండేషన్,షిర్డ్స్ సంస్థల బాసట

### - 250 కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేత




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదలతో సర్వం కోల్పోయిన వరద బాధితులకు ధాత్రి పౌండేషన్, షిర్డ్స్ స్వచ్ఛంధ సంస్థలు బాసటగా నిలిచాయి. విజయవాడ నగరం సమీపంలోని ఒగిరాల గ్రామం నందు గురువారం ఫ్లడ్ రిలీఫ్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా 250 కుటుంబాలకు రూ.2500 వేలు విలువ చేసి నిత్యావసర సరుకుల కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ వరదల కారణంగా విజయవాడ నగరంతోపాటు చాలా గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయన్నారు. వారు సర్వం కోల్పోవడం బాధాకరమన్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా ప్రముఖులు, సంస్థలు, సెలబ్రెటీలు వరద బాధితులను ఆదుకోవడానికి పెద్ద ఎత్తున విరాళాలు ప్రకటించడం హర్షణీయమన్నారు. ఈ నేపథ్యంలో ధాత్రి పౌండేషన్, షిర్డ్స్ స్వచ్ఛంద సంస్థల సిబ్బంది ఒగిరాల గ్రామంలోని ప్రజలకు నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలంతా మానవతా దృక్పథంతో ఆలోచించి వరద బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.తమ సంస్థలు సమాజ హితం కోసం ఎల్లప్పుడు ముందు ఉంటాయని ఆమె తెలిపారు.

## స్వచ్ఛత హీ సేవలో అందరూ భాగస్వాములు కావాలి

### - మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల పిలుపు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : స్వచ్ఛత హీ సేవలో అందరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్ - 2024లో భాగంగా గురువారం అధికారులు, సిబ్బంది చేత స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కమిషనర్ ప్రమీల మాట్లాడుతూ 2017వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా తొలిరోజు ఎమ్మెల్యే షాజ హాన్ బాషా ఆధ్వర్యంలో మానవహారం ర్యాలీ నిర్వహించడం జరిగిందని, రెండవ రోజు జిల్లా పంచాయతీ అధికారిణి ఎం.ధనలక్ష్మి ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించడం, నేడు ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు. అన్ని శాఖల అధికారులు స్వచ్ఛత హీ సేవలో పాల్గొని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ,ఆర్ఓ,ఆర్ఐ,ఎస్ఐ మరియు మునిసిపల్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం

### టిడిపి నాయకులు రామకృష్ణ ఆచారి



మదనపల్లె, మేజర్ న్యూస్ : ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని టిడిపి 20వ వార్డ్ కౌన్సిలర్ తులసి, సీనియర్ నాయకులు రామకృష్ణ ఆచారీ పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గురువారానికి 100 రోజులు పూర్తి చేసు కుంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపిస్తున్నారన్నారు. ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సహాయ సహకారాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజలకు భరోసానిస్తున్నారన్నారు. వరదల కారణంగా ఇబ్బంది పడ్డ విజయవాడ, ఇతర గ్రామాల ప్రజలకు ఆయన ధైర్యం నింపిన తీరు అమోఘమన్నారు. మున్ముందు రాష్ట్ర ప్రజలు సీఎం చంద్రబాబు అద్భుత పాలనను చూడబోతున్నరని తెలిపారు. మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారికి అండగా నిలుస్తున్నారని కితాబునిచ్చారు. వందరోజుల పాలనాకాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారని కొని యాడారు.

## తంబళ్లపల్లిలో తప్పని ట్రాఫిక్ కష్టాలు



తంబల్లపల్లి, మేజర్ న్యూస్ తంబళ్లపల్లి మండల కేంద్రంలో ద్విచక్ర వాహన దారులకు, ప్రజల కు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. పట్టణంలోని వైఎస్సార్ కూడలి, హరిత కూడలి వద్ద తరచూ ట్రాఫిక్ స్థంబిస్తుండడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లకిరువైపులా ఎక్కడ పడితే అక్కడ ద్విచక్ర వాహనాలు, కార్లను ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేస్తుండడంతో ట్రాఫిక్‌సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది. పాఠశాలలు, కళాశాలల నుంచి వచ్చే విద్యార్థులు, ఉద్యోగస్థులు, ప్రయాణికులు, ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## గంపల గంగరాజుకి బోయకొండ ఆలయ చైర్మన్ పదవి అప్పగించాలి

### - ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం నేతలు డిమాండ్



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : ఉమ్మడి చిత్తూరు జిల్లా, చౌడేపల్లి మండలంలోని ప్రముఖ శక్తిక్షేత్రమైన బోయకొండ గంగమ్మ దేవస్థానం చైర్మన్ పదవిని గంపల గంగరాజుకు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా గురువారం ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం రాష్ట్రకోర్ కమిటీ సభ్యులు నాగినేని గోవిందు, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మనపల్లి లక్ష్మన్న,జిల్లా కార్యదర్శి చెన్నమ్ వెంకటరమణ మాట్లాడుతూ వాల్మీకి బోయల అభివృద్ధి కోసం,ఎస్టీ పునరుద్ధరణ కోసం నిరంతరం నిస్వార్థంగా కృషి చేస్తున్న వ్యక్త గంపల గంగరాజు అని పేర్కొన్నారు. కాగతి మాజీ సర్పంచుగా ఎన్నో ఏళ్లుగా బోయకొండ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులుగా సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. బోయల ఆరాధ్యదైవమైన బోయకొండ గంగమ్మ ఆలయ చైర్మన్ పదవిని గంపల గంగరాజుకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వాల్మీకి బోయలంతా ఏకమై బోయకొండ గంగమ్మ ఆలయ చైర్మన్ పదవిని గంపల గంగరాజుకే వచ్చే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోళ్ళబైలు గ్రామ గౌరవ అధ్యక్షులు కొత్తూరు చిన్న రెడ్డెప్ప, గ్రామ అధ్యక్షులు మేకల లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుల కోసమే కేశాలు సేకరణ

### - హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్




మదనపల్లె, మేజర్ న్యూస్ : మదనపల్లి ముఖ్య కేంద్రంగా రక్త దానం, ఫుడ్ బ్యాంక్స్, సానిటరి ప్యాడ్ బాక్స్, బాడీ ఫ్రీజర్ బాక్స్ సేవలతో పాటు క్యాన్సర్ భాదితులకు మానసికంగా తోడుగా నిలవాలనే ఆశయంతో హెల్పింగ్ మైండ్స్ హెయిర్ డోనేషన్ కార్య క్రమంకు మహిళలు, చిన్నారులు స్వచ్ఛందంగా తమ కేశాలను దానం చేసి గొప్ప మనస్సును చాటుకుంటున్నారు. మదనపల్లెకు చెందిన అఖిల రాజ్ హెల్పింగ్ మైండ్స్ కార్యాలయానికి విచ్చే సి క్యాన్సర్ బాధితుల కోసం కేశాలు దానం చేసి ఆదర్శంగా నిలిచారు. కేశాలు దానం చేసిన ఆఖిలకు హెల్పింగ్ మైండ్స్ బృందం ప్రశంస పత్రంతో పాటు పూలమొక్క బహుకరించి అభినందిం చారు.ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ క్యాన్సర్ బాధితుల తలపెట్టిన కేశాల దానంలో ఇప్పటికి 60 మంది కేశాలు దానం చేశారని పేర్కొన్నారు. సంవత్సరం వ్యవధి లోనే రెండవ సారి కేశాలు దానం చేసిన అఖిలను అభినందించారు. అఖిల మాట్లాడుతూ కేశాలు దానం చేయడానికి తన కుటుంబ సభ్యులు సైతం ప్రోత్సహించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు కిరణ్, గుణ పాల్గొన్నారు.

## శ్రీ సాయిలో ఓరియంటేషన్ కార్యక్రమం




రాయచోటి, మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం మొదటి సంవత్సరం ఎంబీఏ విద్యార్థుల కోసం స్వాగత్ ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాచవీడు పిరమిడ్ ధ్యాన కేంద్ర ఫౌండర్ సతీష్ కుమార్ విశిష్ట అతిథిగా ఏఇమ్ అకాడమీ సీఈవో డాక్టర్ అహ్మద్ భాష హాజరయ్యారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో కెల్లా భారత దేశంలో యువత అధికమని కావున క్రమశిక్షణ అంకిత భావంతో అనుకున్న లక్ష్యాన్ని సాధించి, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. అనంతరం డాక్టర్ అహమ్మద్ భాష మాట్లాడుతూ మేనేజ్మెంట్ రంగంలో డిజిటల్ రంగం కీలక పాత్ర పోషిస్తున్నదని,పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తూ పారిశ్రామికవేత్తగా ఎదగాలని సూచించారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కళాశాలలో విద్యార్థులకు అకడమిక్ అంశాలతో పాటు సెమినార్, వేబీనార్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై అవగాహన కల్పించడానికి ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీ. బాలాజీ, వివిధ విభాగాధి పతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి

### లక్కిరెడ్డిపల్లి సిడిపిపిఓ పద్మావతి



రామాపురం మేజర్ న్యూస్: మహిళలు. గర్భవతులు. పిల్లలు. బాలింతలు. రక్తహీనత బారిన పడకుండా మంచి పోషిక ఆహారం తీసుకోవాలని లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్ట్ అధికారి (సిడిపిఓ) పద్మావతి అన్నారు. మండలంలోని గువ్వలచెరువు సెక్టార్ లోనే గోపగుడిపల్లి అంగన్వాడి కేంద్రం నందు గురువారం పౌష్టికాహార ఆహారం వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు. బాలింతలు చిరుధాన్యాలపై అవగాహన కనిపించారు. ప్రతి ఒక్క మహిళ ఆరోగ్యంగా ఉండాలని ఆమె తెలిపారు. అనంతరం గర్భవతులకు శ్రీమంతాలు. స్వచ్ఛభారత్ కింద చెట్లు నాటడం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గువ్వల చెరువు సెక్టార్ సూపర్వైజర్ జి. హుస్సేనమ్మ. పద్మజారాణి. ఏఎన్ఎం. ఆశావర్కర్లు, అంగన్వాడి వర్కల్లో. మహిళలు చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు

# పేదల ఆకలి తీర్చడమే టిడిపి లక్ష్యం

## రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట, మేజర్ న్యూస్ ప్రతి పేదవాని ఆకలి తీర్చడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లో ఏర్పాటుచేసి పేదలు ఆఖరి తీర్చేందుకు భారీగా ఖర్చు చేస్తున్నామని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. గురువారం సాయంత్రం రాజంపేట పార్లమెంట్ కేంద్రంలో అన్నా క్యాంటీన్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో బడుగు బలహీన వర్గాలు వివిధ అవసరాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్తూ అక్కడ భోజనం తినాలంటే వారి ఆదాయం సరిపోదని, అందుకే గత ప్రభుత్వంలోనూ టిడిపి పార్టీ అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని, వైసీపీ ప్రభుత్వంలో వాటిని తొలగించి పేదల కడుపు కొట్టినా, తిరిగి టిడిపి పార్టీ అధికారంలోకి రావడంతో అన్నా క్యాంటీన్ లను తిరిగి ప్రారంభించామని, నాణ్యమైన భోజనాన్ని పేదలకు అందిస్తూ కేవలం ఐదు రూపాయలకి కడుపునిండా కమ్మనైన భోజనం అందించే ఘనత తెలుగుదేశం పార్టీకే



చెందుతుందని, కావున ప్రతి పేదవాడు అన్నా క్యాంటీన్లను వినియోగించుకుని రుచికరమైన ఆహారాన్ని పొందాలని ఆయన కోరారు.

# సరికొత్తగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్

### సబ్ రిజిస్ట్రార్‌కు ప్రత్యేక పోడియం రద్దు
### రాచరికపు వ్యవస్థకు ఇక స్వస్తి
### ప్రజలకు చేరువగా ఉండే విధంగా సీటింగ్



రాయచోటి, మేజర్న్యూస్ : అన్నమయ్య జిల్లా రాయచోటి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సరికొత్త కళ వచ్చిందని చెప్పవచ్చును. కూటమి ప్రభుత్వం ఆదే శాల మేరకు బ్రిటీష్ కాలం నాటినుంచి వస్తున్న సంప్రదాయాలకు స్వస్తి పలికి ప్రజలకు స్నేహపూర్వక సేవలు అందించేందుకు సబ్ రిజిస్ట్రార్ గురుస్వామి కృషి చేస్తున్నారు. గతంలో సబ్ రిజిస్ట్రార్ సీటు ఎత్తుగా ఉండి చుట్టూ ఎరుపు రంగు క్లాత్ కప్పి ప్రత్యేకంగా ఉండేది. అయితే ప్రజలకు అందుబాటులో ఉండేలా టేబుల్ ఏర్పాటు చేసి ఎదురుగా కుర్జీలు వేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసు కుంటున్నారు. క్రయ విక్రయాలకు వచ్చిన వారు ఎవరైనా సరే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వస్తే వారికి సబ్ రిజిస్ట్రార్ ముందు బాగంలో కూర్చీలను ఏర్పాటు చేశారు. క్రయ, విక్రయ దారులు ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వస్తే వారికి తాగునీరు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టారు.

బ్రిటీష్ కాలంనాటి రాచరికపు వ్యవస్థకు కూటమి ప్రభుత్వం స్వస్తి పలికింది. న్యాయస్థానాల్లో జడ్జి తరహాలో ఉండే సబ్ రిజిస్ట్రార్ పోడియాలను తొలగించింది. సబ్ రిజిస్ట్రార్ ఇతర అధికారుల మాదిరిగానే సాధారణ సీటింగ్ ఏర్పాటు చేశారు. క్రయ, విక్రయ దారులకు నిల్చునే బాధ నుంచి విముక్తి కల్పించి కూర్చీలను ఏర్పాటు చేసి రిజిస్ట్రార్ ఎదురుగా కూర్చునే సౌకర్యం కల్పించారు. రిజిస్ట్రార్ కార్యాలయంలో సమూల మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

**ప్రజలకు గౌరవం దక్కాలి...**

సామాన్య ప్రజలకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గౌరవం దక్కాలన్నది ప్రభుత్వ లక్ష్యం. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాంలో ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండేలా ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తగిన గౌరవం ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సబ్ రిజిస్ట్రార్ ముందు కుర్చీలు ఏర్పాటు చేయడం వల్ల రిజిస్ట్రేషన్‌కు వచ్చిన ప్రజలు కూర్చీలలో కూర్చుని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అక్కడే ఉండే విధంగా చర్యలు చేపట్టారు. లావాదేవీల సమయంలో సబ్ రిజిస్ట్రార్ సమక్షంలో కూర్చునే పని పూర్తి చేయించుకోవచ్చు. ఏది ఏమైనప్పటికీ బ్రిటీష్ కాలం నాటి రాచరికపు పోకడలకు రాష్ట్ర ప్రభుత్వం స్వస్తి చెప్పడం అభినందనీయం.

**ఫ్రెండ్లీగా సబ్ రిజిస్ట్రార్...** సబ్ రిజిస్ట్రార్ లందరూ ప్రజలకు స్నేహపూర్వకంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. గతంలో సబ్ రిజిస్ట్రార్‌తో మాట్లాడడానికి కొంత ఇబ్బందిగా ఉండేది. ప్రత్యేక ఛాంబర్ ఎత్తులో కూర్చీ ఉండటంతో ఇబ్బందులు పడేవారు. బ్రిటీషుల కాలం నాటి పరిస్థితికి స్వస్తి పలికి సాధారణ అధికారులు మాదిరిగానే సబ్ రిజిస్ట్రార్ కూడా కూర్చీ ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. సబ్ రిజిస్ట్రార్ తో ఎవరైనా తమ సమస్యలను వివరించి సలహాలు, సూచనలు పొందేలా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

# స్కౌట్స్‌తో క్రమశిక్షణ పెంపొందుతుంది

## జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి వెల్లడి




రాయచోటి, మేజర్ న్యూస్: స్కౌట్స్‌తో విద్యార్థులలో క్రమశిక్షణ, ఐక్యత భావం పెంపొందుతుందని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఏపీ మోడల్ స్కూల్ లతోపాటు అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ అన్నమయ్య జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి కోరారు. గురువారం ఉదయం రాయచోటి లోని జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ నందు స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ లీడర్స్ కు ప్రారంభ కోర్స్ నందు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ నందు చేరిన విద్యార్థులకు రెండు సంవత్సరాలు శిక్షణా కార్యక్రమం, క్యాంపులలో భోజన వసతి ఉచితంగా అందించబడుతుందన్నారు. ఈ రెండు సంవత్సరాల శిక్షణలో త్రితీయసోపానం, రాజ్య పురస్కార్ కోర్స్ ఎగ్జామ్స్ నిర్వ హించి ప్రతిభ చూపిన వారికి గవర్నర్‌చే జారీ చేయబడిన సర్టిఫికెట్స్ ప్రధానం చేయబడుతుందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ కలవారికి జీవో నెంబర్ 27 ప్రకారం విద్యా, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. రాయచోటి ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రేఖ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థులలో శారీరిక దారుఢ్యంతోపాటు మానసిక వికాసం అలబడుతుందన్నారు. అనంతరం సుండుపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జయన్న మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ టెక్నాలజీ కాలంలో విద్యార్థులు చెడుదారి పట్టకుండా స్కౌట్స్ అండ్ గైడ్స్ దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, రాయచోటి, రామాపురం, లక్కిరెడ్డిపల్లి, వీరబల్లి, సుండుపల్లి, కలకడ, కెవిపల్లి మండలాల పాఠశాలల నుండి వచ్చిన స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు అభయమిచ్చిన ముక్క రూపానంద రెడ్డి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలోని లూథరన్ చర్చి ఆవరణంలో మిషనరీ ఆస్తులపై కొంతమంది బినామీ రియల్ ఎస్టేట్ వ్యాపారులు అర్ధరాత్రి సమయంలో దాడులు చేసిన విషయం విధితమే, ఈ నేపథ్యంలో నివాసాలలో ఉంటున్న వేడుక రాజరత్నం, కూని చంద్రయ్య విజయవాడలోని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్క రూపనంద రెడ్డి నీ కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రూప నంద రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ ఆస్తులు ఎవరని కొనకుండా వాటిని కాపాడుతానని క్రైస్తవులకు భరోసాని ఇచ్చారు. పూర్తిస్థాయిలో రైల్వే కోడూరు పట్టణంలో అక్రమాలకు తావు లేకుండా కట్టడి చేస్తానని రూపానంద రెడ్డి హామీ ఇచ్చారు.

# విద్యార్థులు, అధ్యాపకులకు స్టూడెంట్ మిత్ర యాప్ ఉపయుక్తం

## - మిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్




కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు బి.టెక్ నాలుగవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) చదువుతున్న రోహిత్ రెడ్డి దేశాయ్ మిట్స్ స్టార్టప్ సెల్ కింద (గ్యాంట్రిక్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్) అని కంపెనీని కళాశాల నందు గురువారం స్థాపించడం జరిగింది. ఈ కంపెనీ ద్వారా వ్యాపారం నిర్వహించడంతోపాటు అప్లికేషన్‌లను అభివృద్ధి చేయడం మరియు వెబ్‌సైట్‌లు తయారుచేయడం ప్రారంభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులకు అధ్యాపకుల ప్రయోజనం కోసం (స్టూడెంట్ మిత్ర) యాప్‌ని విడుదల చేసిందని ఆయన అన్నారు.గురువారం రోజున కలశాల నందు ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ యాప్‌ను ప్రారంభించి అందరికి పరిచయం చేశారు.ఈ యాప్ ద్వారా ఫోటోకాపీ షాపుల వెలుపల వేచి ఉన్న సమయంలో గణనీయమైన సమయం వృథా కాకుండా చేయడానికి మరియు విద్యార్థులు మరియు అధ్యాపకులతో సహా వినియోగదారులు తమకు అవసరమైన (పిడిఎఫ్) ఫైళ్లను ఈ యాప్ ద్వారా అప్‌లోడ్ చేయవచ్చునన్నారు. ఈ ఫోటో కాపీకి అయ్యే ఖర్చును అప్పటికిప్పుడే లెక్కించి ఈ యాప్ ద్వారానే డబ్బును ఆన్‌లైన్ చెల్లింపు చేయవచ్చునన్నారు.తమకు అనుకూలమైనప్పుడు స్టోర్లకు వెళ్లి ఫోటోకాపీలను సౌకర్యవంతంగా తీసుకోవచ్చునన్నారు.ఈ యాప్పై ద్వారానే ఫైల్ అప్‌లోడ్ చేయడం నుండి చెల్లింపులు చేయడం మరియు దుకాణదారులు పత్రాలను ముద్రించడం వరకు అన్నీ అదనపు సాఫ్ట్‌వేర్ అవసరం లేకుండా యాప్‌లోనే నిర్వహించబడతాయని ఆయన అన్నారు. గోప్యతా కారణాల దృష్ట్యా,ఫైల్‌లు ప్రింట్ చేయబడిన తర్వాత అవి డేటాబేస్ నుండి తొలగించబడతాయన్నారు. ఈ యాప్ ప్రతి జిరాక్స్ షాప్ వాళ్లకు ముఖ్యంగా వినియోగదారులు ఎక్కువగా ఉండే వారికి ఉపయోగపడుతుందన్నారు. కళాశాలలో స్థాపించిన ఈ గ్యాంట్రిక్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ద్వారా ఈ ఉత్పత్తి విడుదలతో ఆదా యాన్ని పొందడం ప్రారంభించిందని ఇందుకు దోహదపడిన అధ్యాపకులకు విద్యార్థి రోహిత్ రెడ్డి దేశాయ్‌ని ఎన్‌ఐ ఆర్‌ఎఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.అరుల్ కుమార్, స్టార్టప్ అండ్ ఇంక్యుబేషన్ సెల్ కోఆర్డినేటర్ అజిత్ జి.జోషి, విద్యార్థి పోతన్ రామకు కళాశాల కరస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అభినందనలు తెలియజేశారు.

# మంత్రి అచ్చెన్నాయుడిని కలిసిన ముక్కా రూపానందరెడ్డి, సాయి వికాస్ రెడ్డి



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నా యుడును టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ముక్కా సాయివికాస్ రెడ్డి కలిసి ఉద్యాన వన రాజధాని కోడూరును అగ్రికల్చర్ హబ్బుగా మార్చాలని కోరారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో ప్రజలు వ్యవసాయం ప్రధాన పూర్తిగా జీవిస్తున్నారని పంటల సాగు కాలంలో బోరు బావులతోనే పొలాలలో పంటలు పండిస్తున్నారు వీరికి సరైన తోడ్పాటును అందిస్తే రైతులు అధిక ఆదాయం పొందే వీలుంటుందని విన్నవించారు. అనంత రాజంపేటలో ఉన్న అప్ప జ్యూస్ ఫ్యాక్టరీని పున ప్రారంభించాలని కోరారు నియోజకవర్గంలో మామిడి పంట విస్తారంగా సాగులో ఉందని ఫ్యాక్టరీని ప్రారంభించడం ద్వారా రైతులకు ఉప యుక్తంగా ఉంటుందని మంత్రికి తెలుపుగా వెంటనే స్పందించిన మంత్రి వీటి పున ప్రారంభానికి వ్యవసాయ హబ్బుగా కోడూరును మార్చడానికి స్పష్టమైన హామీ ఇచ్చారని రూపానంద రెడ్డి, సాయి వికాస్ రెడ్డి తెలిపారు

# ప్రతి కుటుంబానికి తపాల అకౌంట్ తప్పనిసరిగా ప్రారంభించాలి

## పోస్టల్ ఇన్స్పెక్టర్ అనిల్ రెడ్డి



జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: జమ్మలమడుగు సబ్ డివిజనల్ ఆఫీసు నందు గ్రామీణ తపాలా ఉద్యోగులకు పోస్టల్ సేవింగ్ అకౌంట్లపై సమావేశం నిర్వహించడం జరిగిందని జమ్మలమడుగు పోస్టల్ ఇన్స్పెక్టర్ అనిల్ రెడ్డి పత్రిక ముఖంగా తెలియజేశారు . అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు తపాలా శాఖలో ఎనలేని సేవలు అందిస్తున్నారని కొనియాడారు. గ్రామీణ తపాలా ఉద్యోగులు తమ యొక్క సేవలు మరింత విస్తరింపజేసేలా కృషి చేయాలని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌లు ఇద్దరు మరింత కృషిచేసి పోస్ట్ ఆఫీస్ సేవింగ్ అకౌంట్‌లు నూతన ఖాతాలు ప్రారంభింపజేయాలని తెలియజేశారు. పోస్ట్ ఆఫీస్ సేవింగ్ ఖాతాలతో పాటు, తపాల శాఖలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ , ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ సేవలు, గ్యాగ్ పాలసీలు ప్రజలకు మరింత చేరువయ్యేలా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ లు కృషి చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో బిపిఎంలు, ఏబిపియంలకు అకౌంట్ ఓపెనింగ్ ఫార్మ్లు, డైలీ అకౌంట్ ఫార్మ్లు అందజేశారు. కార్యక్రమంలో జమ్మలమడుగు సబ్ డివిజనల్ మెయిల్ ఓవర్ సీస్ జియాకర్, మురళి గ్రామీణ తపాలా ఉద్యోగులు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు.

# అవినీతి అధికారులపై వేటు తప్పదు

## జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్



కడప ఎర్రముక్కపల్లె మేజర్ న్యూస్: యోగి వేమన యూనివర్సిటీలో పనిచేస్తున్న అవినీతి అధికారుల పై వేటు తప్పదని టిఎన్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్ అన్నారు గురువారం స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు గత ప్రభుత్వం లో ఎంతో అవినీతి జరిగిందని వైవీ యూ లో ఉన్న ఉద్యోగులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తు న్నారని ఆరోపించారు యూని వర్సిటీ లో 10% శాతం మంది నాన్ టీచింగ్ ఉద్యోగులు వైసిపి కి అనుకూలంగా ఉన్నారని చెప్పారు వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ల పై చర్యలు తీసుకొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు యూని వర్సిటీ పారదర్శకంగా వ్యవహ రించాలని కోరారు.విద్యార్థులనుంచి అధిక ఫీజులు వసూలు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు వైవీ యూ లో జరుగుతున్న నిధుల దుర్వినియోగాన్ని అడ్డుకుంటామని చెప్పారు యూనివర్సిటీ పాలనా యంత్రాంగం విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని హితవు పలికారు పరిస్థితి ఇలాగే ఉంటే విద్యార్థులతో ఉద్యమం తప్పదని హెచ్చరించారు అనంతరం వైవీ యూ స్కాలర్ అమృత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగా గా తీర్చి దిద్దాల్సిన వైవీ యూ పాలనా యంత్రాంగం అధిక ఫీజుల పేరుతో వేధించడం సరి కాదన్నారు ఈ సమావేశంలో యూనివర్సిటీ ప్రెసిడెంట్ భరత్, జనరల్ సెక్రటరీ ఎస్ అచ్యుత కుమార్, టి ఎన్ ఎస్ ఎఫ్ నాయకులు అక్షయ కుమార్ రెడ్డి, ఫరీద్, అరవింద్, ఉమర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫ్రెషర్స్‌కు స్వాగతం

పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక పులివెందుల జెఎన్టియు కళాశాలలో నూతనంగా అడ్మిషన్లు పొందిన మొదటి సంవత్సరం బి టెక్ విద్యార్థులకు వారి తలిదండ్రులకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఇ. అరుణ కాంతి ఆధ్వర్యంలో స్వాగత సభ మరియు కళాశాల నియమ నిబంధలు, వసతులు వంటి వాటిపై పరిచయం చేస్తూ ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. ప్రొఫెసర్ అరుణకాంతి విద్యార్థులు వారి తలిదండ్రుల ఆశయాలకు తగినట్లుగా నడుచుకోవాలని , స్క్రీన్ టైం తగ్గించుకొని చదువుపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. కళాశాల నియమనిబంధనల అమలు విషయంలో రాజీ పడబోమని క్రమశిక్షణకు పెద్ద పీఠ వేస్తామని తెలియయజేశారు. స్థాపించినప్పటి నుండి కళాశాల అనేక వేలమందికి ఉద్యోగాలు కల్పించడంలో దేశవిదేశాలకు ఉన్నతవిద్యకు పంపించడంలో ముందున్నామని గుర్తుచేసారు. హాస్టల్ విద్యార్థులే నిర్వహించడం వలన నాణ్యమైన రుచికరమైన భోజనం అందించగలుగుతున్నామని తెలియజేశారు. అనంతరం వైస్ ప్రన్సిపల్ ప్రొఫెసర్ జి వి సుబ్బారెడ్డి నియమనిభందనలను వివరించారు. వివిధ శాఖాధిపతుల వారివారి ప్రత్యేకతలను వివరిస్తూ పీపీటీ ద్వారా పరిచయం చేశారు. తల్లిదండ్రులు కూడా కుటుంబ వాతావరణం ఉందంటూ సంతోషాన్ని వ్యక్త పరిచారు. అకాడమిక్ సెక్షన్ నుండి డిప్యూటీ కంట్రోలర్లు అయిన డాక్టర్ హుస్సేన్ వలి , డాక్టర్ సాంబయ్య లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రొఫెసర్ సూర్యనారాయణరెడ్డి, ప్రొఫెసర్ సేషమహేశ్వరమ్మ, డాక్టర్ తాజ్ మెహబూబ్, డాక్టర్ రామేశ్వర్రెడ్డి, డాక్టర్ దామోదర్ రెడ్డి, డాక్టర్ రాధాకృష్ణ మరియు ఇతర భోధన , భోధనేతర సిబ్బంది పోల్గొన్నారు. తదనంతరం ఆత్మీయ ప్రత్యక విందును ఆహ్వానితులకు ఇచ్చారు.

# పత్రికా రచనకు పునాది “తాపి”

## ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: దిన, వార, పక్ష, మాసపత్రికల్లో తొలిసారిగా వ్యవహారిక భాషను ప్రవేశపెట్టిన గౌరవం తాపీ ధర్మారావుకే దక్కుతుందని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. గురువారం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్ లో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారు తాపీ ధర్మారావు 138వ జయంతిని పురస్కరించు కొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఆనాడు తాపీవారు వేసిన పునాదుల పైనే నేటి పత్రికా రచన ఎంతో ఉన్నత స్థాయిలో నిలిచిందని, అందుకు చిహ్నంగా ఆయన పుట్టిన రోజును తెలుగు మాధ్యమాల దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రముఖ అవధాని మాడుగుల శివ శ్రీ శర్మ ప్రసంగిస్తూ ధర్మారావు మనోజ్ఞమైన విజయ విలాస కావ్యానికి హృదయోల్లాసం అనే పేరుతో మనోజ్ఞమైన వ్యాఖ్యానం చేశారని,ప్రాచీన కావ్యాలు ఎలా చదవాలో పాఠకులకు బోధపడే ఉపకరణం ఆ గ్రంథమని అన్నారు. డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ దేవాలయాల మీద బూతు బొమ్మలు ఎందుకు?, పాతపాళి,కొత్త పాళీ,సాహిత్య మొర్మరాలు,పెళ్లి దాని పుట్టుపూర్వోత్తరాలు,ఇనుప కచ్చడాలు మొదలైన ప్రసిద్ధ గ్రంథాలు రాశారన్నారు. కల్లూరు బాల ఎల్లారెడ్డి ప్రసంగిస్తూ రైతుబిడ్డ, ఇల్లాలు, ద్రోహి, దీక్ష, కీలుగుఱ్ఱం మొదలైన 40 సినిమాలకు పైగా స్క్రిప్టు,పాటలు రాశారన్నారు. కార్యక్రమంలో జీవ కళ సత్యనారాయణ, నాటక కర్త నాగరాజు, రంగస్థల కళాకారులు ఏవీఎస్ రాజు, మందల మురళి, దేవరశెట్టి గంగయ్య, దాసరి ప్రకాశం, బాల ఓబయ్య, తపలిస్టు గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా పాలకొండు రాజశేఖర్ రెడ్డి రూ.10000 విరాళం

అట్లూరు, మేజర్‌న్యూస్: ఏపీలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద నీటి ప్రవాహానికి విజయవాడ ప్రజలు వరదలతో నిర్వాసితులైన బాధిత కుటుంబాలకు ఆపన్న హస్తం అందించేందుకుని ఎపి విఆర్ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ తమ వంతు సహకారం అందించేందుకు ముందుకు రావడంతో ఎన్నారై, టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి రూ. 10000 లను విరాళాన్ని ఏపి విఆర్ఏ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లిపోగు నాగేశానికి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా విజయవాడలోని వరద బాధితులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపీ వీఆర్ఏ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లి పోగు నాగేశం, పాలకొండు రామచంద్రారెడ్డి,లక్కిరెడ్డి నారాయణరెడ్డి, నందగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కలసపాడులో ఆరోగ్య కేంద్రంలో రాత్రి పూట డాక్టర్‌ను నియమించాలి



కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడులో మారు మూల ప్రాంతలో గ్రామళ్ళల్లో రాత్రి పూట జ్వరం గాని,పాము కాటు, తెలుకాటు మరి ముఖ్యంగా గర్భవతులు బాలింతలకు సమస్యలు ఎదురైతే ప్రభుత్వ ఉద్యోగులు ఎైద్యుల అందుబాటులో లేక అల్లాడుతున్న ప్రజలు రోగులు విది లేని పక్షంలో, కలసపాడు లోని ప్రైవేటు హాస్పిటల్లో రాత్రి 10 తరువాత,ఏ డాక్టర్ గాని,ఏ ఆపద వచ్చిన పట్టించుకొనే వారు కాదు.కానీ సీనియర్ డాక్టర్ ఆయన వయసు ఎక్కువ ఉన్న 12,గంటలకి గాని,2కు గాని, 3గాను, లేసి వైద్యం అందిస్తున్నాడు. మిగతా ప్రైవేటు హాస్పిటల్ వాళ్ళు, పగులు మాత్రం హాస్పిటల్ లో గడుపు తున్నారు. అందుకని కలసపాడు ఆరోగ్య కేంద్రంలో, రాత్రి పూట డాక్టర్‌ని నియమించాలని, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు పి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాత్రిపూట డాక్టర్లు నియమించాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, మండల కార్యదర్శి సుదర్శన్, సుబ్బారాయుడు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకున్న ఎస్.ఐ.



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని అంబకపల్లి గ్రామంలోని గురువారం సాయంత్రం ఎస్సై మధుసూదన్ రావు తమ సిబ్బందితో కలిసి అంబకపల్లి గ్రామంలోని పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుండి 27,700 రూపాయలు వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. వారిపై కేసు నమోదు చేశామన్నారు. ఎస్ఐ మధుసూదన్ రావు మాట్లాడుతూ లింగాల మండలంలో ఎక్కడైనా జూదం ఆడిన, అక్రమ మద్యం దొరికిన, గంజాయి దొరికిన, రైతుల తోటల వద్ద కేబుల్ వైరు దొంగతనం జరిగిన,ఎటువంటి గొడవలు పెట్టుకున్న, ర్యాష్ డ్రైవింగ్ చేసిన, ఇలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే లింగాల మండలంలో ప్రశాంతంగా ఉండాలని అదే నేను కోరుకునేది అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంట కోత ప్రయోగం పైన రైతు సేవ కేంద్ర సిబ్బందికి శిక్షణ

## లింగాల మండల వ్యవసాయధికారి రమేష్



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని స్థానిక లింగాల రైతు సేవ కేంద్రంలో రైతు సేవ కేంద్ర సిబ్బందికి పంట కోత ప్రయోగం పైన శిక్షణ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి రమేష్ నిర్వహించడం జరిగింది. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట కోత ప్రయోగం ఆధారంగానే దిగుబడిని అంచనా వేయడం జరుగుతుందని, అలాగే వరి పంట గ్రామ ఇన్సూరెన్స్ యూనిట్ గా మరియు కంది, మినుము, జొన్న, ఉల్లి పంటలు జిల్లా యూనిట్ గా వీటికి దిగుబడి అదారితంగా ఇన్సూరెన్స్ వర్తిస్తుంది. వేరుశెనగ, అరటి, చిని, పత్తి పంటలు వాతావరణ అదారితంగా ఇన్సూరెన్స్ వర్తిస్తుందని తెలిపారు. కాబట్టి పంట కోత ప్రయోగలను ప్రతిష్టతమకంగా నిర్వహించి దిగుబడిని అంచనా వేయాలని రైతు సేవా కేంద్రం సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.లింగాల మండలానికి 400 ప్యాకెట్ పొద్దుతిరుగుడు మినికిట్లు మంజూరు అయింది. పంట సాగు చేసే రైతులు రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలని అన్నారు.

# మొక్కల పెంపకం సామాజిక బాధ్యత

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుష్మా**



వేంపల్లె, మేజర్ న్యూస్: మొక్కల పెంపకం సామాజిక బాధ్యత అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుష్మా అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన సందర్భంగా సేవ పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొక్కల పెంపకం ద్వారా ఆహ్లాద`కరమైన వాతావరణం, కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. వాతావరణ సమ తుల్యతకు మొక్కలు దోహద పడుతాయన్నారు. ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో ఒక చెట్టును నాటాలని కోరారు. బిజెపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్, ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్, సునీల్, ప్రసాద్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి అవినాష్ రెడ్డికి ఘన సన్మానం



పులివెందుల, మేజర్న్యూస్ : ముస్లిం వక్ఫ్ బోర్డ్ బిల్లులో సవరణ చేయాలని కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ముస్లింలు వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే.. ఢిల్లీ నుంచి ముస్లిం సంఘాలు ఉలుమా-ఏ-మిన్హింద్ మత పెద్దలు ఇచ్చిన ఆదేశాల ప్రకారం దేశంలోని ప్రతి రాష్ట్రంలో ప్రతి ఎంపీ తో ముస్లిం సోదరులు కలిసి ముస్లిం వక్ఫ్ బోర్డ్ బిల్లు సవరణకు వ్యతిరేకంగా ముస్లింలకు మద్దతుగా ఓటు వేసిన వారిని కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపాలని.. ఎవరైతే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డ్ బిల్లు సవరణకు మద్దతుగా ముస్లింలకు వ్యతిరేకంగా ఎంపీ ఓటు వేశారో వారిని కలిసి మన నిర్ణయాన్ని వారితో చర్చించి ముస్లిముల వక్ఫ్ బోర్డ్ బిల్లుకు అనుకూలంగా మద్దతు ఇవ్వమని కోరాలని ఢిల్లీ మత పెద్దలు ఆదేశించారు. ఈ ప్రక్రియలో భాగంగా కడప మత పెద్దలు ఎంపీ అవినాష్ రెడ్డితో భేటీ అయ్యారు.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముస్లింలకు ముందు నుంచి మద్దతు ఇస్తూనే వున్నారని. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఓటు వేసిన ఎంపి అవినాష్ రెడ్డిని కడప తబ్లిఖీ జమాత్ మత పెద్దలు మర్కస్ మసీదులో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కి ఘన సన్మానం చేశారు.కేంద్రానికి వ్యతిరేకంగా ఓటు వేసి దేశవ్యాప్తంగా ముస్లింల గుండెల్లో నిలిచిపోయారని దేశవ్యాప్తంగా ముస్లిం సమాజం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరియు మీకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం అన్నా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజద్ భాష మాజీ హజ్ కమిటీ చైర్మన్ గౌసులాజం వైసిపి సీనియర్ నాయకులు రాయల్ బాబు వైసిపి అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు చక్రాయపేటకు ఎమ్మెల్సీ రాక

చక్రాయపేట, మేజర్న్యూస్: స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించే మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పాల్గొన్నట్లు మాజీ ఎంపీటీసీ జీవి రమణ తెలిపారు. చక్రాయపేట గ్రామ పంచాయతీలలో త్రాగు నీరు, వైద్యం,విద్యుత్, రహదారుల సమస్యల గురించి మండల అధికారులతో కలిసి చర్చించి సమస్యలను పరిష్కరించే విధంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేస్తారని తెలిపారు.

# ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

**-.మహిళా పి.ఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి**



కడప క్రైమ్, మేజర్న్యూస్ : కడప జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం నగరంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల లో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మహిళా పి.ఎస్ సి.ఐ ఎం.కృష్ణారెడ్డి విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. యాంటి - హ్యూమన్ ట్రాఫికింగ్ ఇన్స్పెక్టర్ జి. రాజు మాట్లాడుతూ బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని సూచించారు. తల్లి దండ్రుల ఆశల్ని, ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని రాజు సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 100, రహదారి భద్రత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను మహిళా పి.ఎస్ సి.ఐ ఎం.కృష్ణా రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్.ఐలు శాంతమ్మ, నస్రీన్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనకు కృషి చేయాలి

**ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు**




వేంపల్లె, మేజర్న్యూస్: వాతావరణ కాలుష్యాన్ని పెంచే ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనకు కృషి చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యోగాంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వేంపల్లె పట్టణంలోనీ వివిధ ప్రాంతాల్లోని ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి వాటిని తొలగించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ చైనా దేశంలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువ ఉన్నప్పటికీ రీసైక్లింగ్ ద్వారా నియంత్రిస్తున్నట్లు తెలిపారు. వీటిని నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగేంద్ర మాట్లాడుతూ ప్రపంచం వ్యాప్తంగా అధిక కాలుష్యం వెదజల్లే దేశాల జాబితాలో భారత దేశం ఉండటం ప్రమాదకరమన్నారు. వీటి నివారణకు మనవంతుగా కృషి చేయాలన్నారు. నోడల్ అధికారి డాక్టర్ శ్రీకాంత్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాసులు మృతికి రెడ్యం సోదరులు సంతాపం



ఖాజీపేట మేజర్న్యూస్: మండలం కేంద్రమైన ఖాజీపేట అగ్రహారంకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాసులు (52) మృతికి వైసిపీ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైసీపీ నేత కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డిలు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తపరిచారు. తీవ్ర అనారోగ్యంతో తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందిన శ్రీనివాసులు మృతదేహాన్ని స్వగ్రామం అగ్రహారంలో వారిస్వగృహంలో శీను మృతదేహం పై పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం శ్రీను కుమారులు ప్రశాంత్, శ్రీకాంత్, మణికంఠ, భార్య బొంగు సిద్దమ్మ, తల్లి పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. బొంగు కుటుంబానికి రెడ్యం కుటుంబం అండగా ఉంటుందని రెడ్యం సోదరులు భరోసా కల్పించారు.

# చక్రాయపేట తేదేపా ఇన్‌చార్జ్ తొలగింపు ఖాయమైనట్లేనా..!

**ఆందోళనలో మహేశ్వర్ రెడ్డి వర్గీయులు**



చక్రాయపేట, మేజర్న్యూస్: టీడిపి ఇన్‌చార్జ్ ను తొలగించాలని ఓ వర్గం నాయకులు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డినీ కలిసిన నేపథ్యంలో ఇన్‌చార్జీ వర్గీయులు మరో వర్గం నాయకుల పై సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పిస్తున్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో లేనపుడు గ్రామస్థాయిలో కార్యకర్తలకు అండగా నిలబడి గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు మహేశ్వర్‌రెడ్డి కృషి చేశారని ఇన్‌చార్జీ వర్గీయులు వాపోతున్నారు. ఇపుడు జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డినీ కలిసిన వాళ్ళు ఆ నాడు ఏమయ్యారని ప్రశ్నిస్తున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిందన్న సంతోషం ఏ మాత్రం మిగలడం లేదని మరొకపక్క కార్యకర్తలు జుట్టు పిక్కునే పరిస్థితి నెలకొంది. కార్యకర్తలు ఎవరి దగ్గర పని చేయాలో తేల్చుకోలేక సతమతమవుతున్నారు.అధిష్ఠానం ఇన్‌చార్జీ విషయంలో స్పష్టత ఇచ్చే వరకు తెలుగు తమ్ముళ్ళ పరిస్థితి ఏ గట్టునుండాలో తెలియక అటు ఎవరి దగ్గర వెళ్ళలేక అయోమయంలో ఉంటున్నట్లు సమాచారం. దాదాపుగా ఇన్‌చార్జీ మార్పు పూర్తి అయింది అని మరొకరికి పూర్తి బాధ్యతలు ఇచ్చేసినట్లు స్పష్టత వచ్చినట్లు శ్రీనివాసులురెడ్డినీ కలిసిన వారు ధీమాలో ఉన్నారు. ఏది ఏమైనప్పటికి అటు బీటెక్ రవి, ఇటు ఎమ్మెల్సీ ఇద్దరు కలిసి చక్రాయపేట ఇంచార్జీ విషయంలో త్వరగా నిగ్గు తేల్చాలని కార్యకర్తలు కోరుతున్నారు.

# మండల స్థాయిలో ఆటల పోటీల వేదికగా పి ఆర్ ప్రభుత్వ పాఠశాల




జమ్మలమడుగు రూరల్. మేజర్న్యూస్: జమ్మలమడుగు మండల ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 14 , అండర్ 17 బాల బాలికలకు యోగ, చెస్, బ్యాడ్మింటన్ పోటీలను పి ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొద్దు టూరు డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కృష్ణప్ప , జమ్మలమడుగు మండల ఎంఈఓ 2 చంద్రశేఖర రావు పి. ఆర్. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ పీకేఆర్ జ్యోతి మరియు పాఠశాల పిడి చౌడం మురళి క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడలో విజేతలు అయిన క్రీడాకారులు త్వరలో జరగబోవు నియోజకవర్గ క్రీడల్లో పాల్గొంటారు.దాదాపుగా అన్ని పాఠశాలల నుండి 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ క్రీడలలో మండలంలోనీ వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

## 13 మంది విద్యార్థులకు ఉద్యోగాలు



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ చివరి సంవత్సరం విద్యార్థులకు బుధవారం బెంగళూరుకు చెందిన ఇంటర్నజ్ లెర్న్ కంపెనీ వారు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.కంపెనీ హెచ్.ఆర్.ప్రసాద్ విద్యార్థులకు కంపెనీ గురించి వివరించి,ఎంపిక అయిన తరువాత చేయాల్సిన పని గురించి వివరించారు.విద్యార్థులకు ఆన్‌లైన్ ఎగ్జామ్ నిర్వహించి అందులో 63 మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని, గ్రూప్ డిస్కషన్ నిర్వహించి అందులో 42 మంది విద్యార్థులను ఎంపిక చేసుకుని, చివరిగా హెచ్ఆర్ రౌండ్ నిర్వహించి 13 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. ఎంపికయిన విద్యార్థులు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేయాల్సి ఉంటుందని వారికి రూ.5 లక్షల వరకు వార్షిక వేతనం లభిస్తుం దని ప్లేస్మెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్ తెలిపారు.ఎంపికయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి, ప్లేసెమెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్,ఇంటర్నజ్ లెర్న్ హెచ్ఆర్ ప్రసాద్,ఎంబీఏ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేసిన మండల అధికారులు



రామాపురం మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం మండల అధికారలు స్వచ్ఛత మండలం కోసం ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి తాసిల్దార్ రామాంజులు మాట్లాడుతూ జాతి పిత మహాత్మా గాంధీ స్వాతంత్రంతో పాటు అభివృద్ధి స్వచ్ఛమైనమైన దేశం కోసం ఆకాంక్షించారు మహాత్మా గాంధీ ఆశయ సాధనలో మన వంతుగా మన ఇంటిని మన పరిసరాలు మన వీధిని మన గ్రామాన్ని మన మండలాన్ని పరి శుభ్రంగా ఉంచుకోవడం కోసం ప్రతిజ్ఞ బూనుదామని అన్నారు వారానికి రెండు గంటలు సంవత్సరానికి వంద రోజులు స్వచ్ఛందంగా పరిశుభ్రత కోసం కేటాయించుదామని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేద్దామని పిలుపునిచ్చారు ప్రతిజ్ఞ చేయడంతో పాటు అమలు చెయ్యాలని అప్పుడే మన రాష్ట్రం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ మన దేశం స్వచ్ఛభారత్ కాగలదని అన్నారు అప్పుడే మన బాపూజీ కలలు కన్నా భారతదేశం కాగలదన్నారు ఈ కార్యక్రమంలో ఈవో పీఆర్డీ ఉషారాణి ఎంఈఓ రామకృష్ణుడు ఏపీవో పెంచలయ్య వెలుగు ఏపీఎం దేవయాని ఆర్ఐ రవికుమార్ వీఆర్వోలు పాల్గొన్నారు

### ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలని విద్యార్థుల నిరసన



మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ : మదనపల్లె నుండి చెంబుకూరు – రామ సముద్రం రహదారులో స్టూడెంట్ స్పెషల్ బస్సు సర్వీసులు నడపాలని కట్టుబావి వద్ద విద్యార్థులు రోడ్డుపై బైటాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి డిపో మేనేజర్ స్టూడెంట్స్ స్పెషల్ బస్ సర్వీసులు వేయాలని చెబుతున్న పట్టించుకోని పాపాన పోలేదన్నారు. అందుకే రోడ్డుపై బేటాయించి ధర్నా నిర్వహించామని తెలిపారు. ఇప్పటికైనా డిపో అధికారులు స్పందించి స్టూడెంట్స్ స్పెషల్ బస్సు సర్వీసులు నడపాలని విజ్ఞప్తి చేశారు.

# ఆదిత్య కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ - 2024



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి సమీపంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ సహకారంతో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2024 విద్యార్థుల కోసం ఇంటర్నల్ హ్యాకథాన్ నిర్వహించింది. ఇందులో భాగంగా విద్యా, వ్యవసాయం ఇంధనం, రవాణా గురించి అవగాహన కలిగించారు. ఈరోజు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారం భోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ మంచి విద్యను అభ్యసించడం వలన సమాజంలో గుర్తించబడి భవిష్యత్తులో మరింత ముందుకు పోతారని, మన దేశం ముఖ్య వృత్తి వ్యవసాయమని ఇంధనం రమణ గురించి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ కె.సతీష్ బాబు స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఆర్.ఎం.డి షఫీ వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు,150 మంది విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు.

# ఐఐటి పరీక్ష ఫలితాలలో శ్రీ నలంద విద్యార్థుల ప్రభంజనం



సిద్ధవటం మేజర్ న్యూస్ స్థానిక శ్రీ నలంద ఉన్నత పాఠశాల లో అపెక్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐఐటి పరీక్ష ఫలితాలలో శ్రీ నలంద విద్యార్థుల ప్రభంజనం సృష్టించారని పాఠశాల ఏవో లక్ష్మణ స్వామి తెలియ జేశారు. ఈనెల 13వ తేదీ జరిగిన ఐఐటి పరీక్ష నందు 2వ, తరగతి నుండి 8వ, తరగతి వరకు 157 మంది విద్యార్థులు హాజరయ్యారు, అందులో ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థుల వివరాలు వరుసగా సి.యతీశ్వర్, జి. ప్రదీప్, బి. గగన శ్రీ, టి. రితీష్ యాదవ్, ఎన్.గంగా అమృత, ఏ.శ్రీజిత, టి.బిందు యాదవ్, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులు ఎస్.అలియానూర్ ఎన్.వీ కీర్తి, ఓ. నిఖిలేష్ ఈ. ప్రవీణ, పి. నాగ సంతోష్, ఎం. సాయి సుచరిత, ఎస్. సబిహ, జి. ప్రవీణ్ ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ విద్యార్థులను పాఠశాల కర స్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య అభినందించారు. విద్యార్థులను ఈ స్థాయికి తీసుకువెళ్లిన అధ్యాపక బృందానికి, సహకరించిన మా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

### ములకలచెరువులో స్వచ్ఛతహి సేవా కార్యక్రమం



ములకలచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన ములకల చెరువులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు స్వచ్ఛతా హి సేవా కార్య క్రమాన్ని నిర్వహించారు. ఆవర ణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, పాఠశాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. పాఠశాల పరిసరాలను ఆహ్లాదకర వాతావరణంలో విద్యను ఉపయుక్తంగా ఉంటుం దని వివరించారు. ఇంటి పరిసరాలను సైతం ఇలా పరిశుభ్రంగా ఉంచుకుంటాము పాఠశాల ఆవరణ ను సైతం అలా ఉంచుకునేందుకు ప్రతి విద్యార్థి ముందుండాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై, పురవీధుల గుండా, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు కృష్ణ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, ఏపీఎం హరి, సర్పంచ్ రహమాతాబి, సంఘమిత్రలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# జయరాం రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ముక్కా వరలక్ష్మమ్మ



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లి పట్టణ వాస్తవ్యులు జబ్బిరెడ్డి జయరాం రెడ్డి కుమారుడు మధుసూదన్ రెడ్డి గుండెపోటుతో మరణించగా వారి పార్థివదేహానికి రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పూలమాల వేసిన నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆచార్యదేవోభవ నేషనల్ పురస్కార గ్రహీతలకు సన్మానం



ములకలచెరువు, మేజర్ న్యూస్ బురకాయలకోట ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయులు శామ్యూల్ రాజ్, హిందీ ఉపాధ్యాయులు కమాల్ బాషాకు ఈనెల 14వ తేదీన తిరుపతిలో యువతేజం ట్రస్ట్, కలాం విజన్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లె రాధాకృష్ణ గారి 137వ జయంతి సందర్భంగా, ఆచార్య దేవోభవ నేషనల్ పురస్కారం ఇవ్వడం జరి గింది. ఈ అవార్డులను డాక్టర్ సర్వేపల్లె రాధాకృష్ణ మనవడైనా శ్రీ సుబ్రహ్మణ్యం శర్మ చేతులు మీదగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శామ్యూలరాజ్, కమాల్ బాషాలను పాఠశాల ఉపాధ్యాయులు గురువారం పాఠశాలలో పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా ఉపాధ్యాయుడు కమాల్ బాషా ఈనెల 5వ తేదీన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకట రమణ, హెడమాస్టర్ నాగమోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధిని పరుగు పెట్టిస్తున్న చంద్రబాబు

**సమావేశంలో టిడిపి నాయకులు గుత్తికొండ త్యాగరాజు**



ములకలచెరువు, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నారని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు అన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికా రం చేపట్టి వంద రోజులు పూర్తి చేసు కున్న సందర్భంగా మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తికొండ త్యాగ రాజు మాట్లాడు తూ గత ఐదేళ్ల వైసిపి అరాచక పాలన నుంచి విముక్తి కల్పించి, ఏపీకి మళ్ళీ ఊపిరి పోసారని, కూటమి పాలన ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రానికి పలు కంపెనీలతో మళ్లీ పెట్టుబడుల ఆహ్వా నం, అమరావతి, పోలవరం పరుగులు, గ్రామ పంచాయతీలకు ప్రత్యేక ప్యాకేజీ, ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 6.5 కోట్లు పనిదినాలు పెంచి 54 లక్షల లక్షల మందికి అదనంగా లబ్ధి చేకూ ర్చడం జరిగింద న్నారు. మళ్లీ ఆంధ్రప్ర దేశ్ దేశంలోనే 2047 నాటికి ఏపీ నెంబర్ వన్ గా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్, సంకల్పమన్నారు. స్వామి అన్ని రంగా లలో అభివృద్ధి చేసేం దుకు కృషి చేస్తున్న చంద్రబాబు నాయు డుకి రాష్ట్ర ప్రజల చల్లని ఆశీస్సులే శ్రీరామరక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కె.వి.రమణ, రసీదు, కట్ట నాగరాజు, భాస్కర్ నాయుడు, ఎర్రం రెడ్డి, వెంకట రమణ, షామీర్, రాము, రెడ్డప్ప, శంకర, వెంకటరమణ, రామ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌తో పంతగాని భేటీ

( మొదటి పేజీ తరువాయి )

పాత్ర చాలా ముఖ్యమని, నారా లోకేష్ ఆధ్వర్యంలో యువత పెద్ద ఎత్తున టిడిపిలోకి ఆకర్షితులవుతున్నారని, పాలనలోనూ పార్టీలోను యువ నేత తీరు ప్రశంసలు అందుకుంటుందని, అందుకే తాము కూడా ఆయన బాటలో నేను నడుస్తూ చంద్రన్న నాయకత్వంలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని, పార్టీ ఆదేశించే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలని, కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అవుతుందని, కావున ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా పని చేయాలని, త్వరలో ప్రారంభమై సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువతను టిడిపి సభ్యత్వం తీసుకునేలా తాను కృషి చేస్తానని, మొన్న వచ్చిన వరదలలో బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన చర్యలు చూస్తే పాలన అంటే ఇలా ఉంటుందని చంద్రబాబు నిరూపిస్తున్నారనీ, భవిష్యత్తులో కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలియ జేశారు.

# సిద్ధవటంలో వలస నాయకుల ఇసుక మాఫియా

భారీగా ఇసుక అక్రమ రవాణా

మా గ్రామంలో ఇసుక డంపింగ్ ప్రారంభోత్సవానికి నాకు ఆహ్వానం లేదా?

వైకాపా నుండి వచ్చిన వారికి ప్రాధాన్యతా?

టిడిపి నాయకులకు అవమానమా? ... అధిష్టానానికి పిర్యాదు చేస్తాం

## ఇసుక అక్రమ రవాణాపై మండిపడ్డ టిడిపి అధ్యక్షుడు



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం జ్యోతి ఇసుక డంపింగ్ యార్డు నందు వలస నాయకుల ఆధ్వర్యంలో భారీగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుందని సిద్ధవటం టిడిపి మండల అధ్యక్షులు శనివరపు మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఇసుక మాఫియా అడ్డగోలుగా, ఎటువంటి నిబంధనలు లేకుండా కొనసాగుతుందని, కేవలం గత ప్రభుత్వంలో ఇసుకపై భారీగా సంపాదించుకున్న వ్యక్తులు ప్రస్తుతం టిడిపి కండువా కప్పుకుని, పైన పసుపు లోపల బులుగు ముసుగు లో ప్రస్తుత ప్రభుత్వంలో కూడా భారీగా దోచుకు తింటున్నారని, జ్యోతి ఇసుక డంపింగ్ యార్డ్ ప్రారంభోత్సవం రోజు కూడా సిద్దవటం మండల పార్టీ అధ్యక్షులుగా నాకు ఎలాంటి పిలుపు లేదని, కేవలం వారి ఆదాయాల కోసం వైసిపి పార్టీ నుండి టిడిపిలోకి వచ్చిన కొంతమందిని పిలిచి వాళ్ల చేత ఇసుక మాఫియా కొనసాగిస్తున్నారని, ప్రతిరోజు ఇసుక మాఫియా దెబ్బకు లక్షల రూపా యల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, అడ్డ దారిలో సంపాదిం చుకుంటున్నారని, ఇటీవల అక్రమ రవాణాలో దొరికిన వాహనాలను, అందులో ఉన్న వ్యక్తుల లావాదేవీలు పరిశీలిస్తే అవినీతి బట్ట బయలు అవుతుందని, అధికారులు అదుపులోకి తీసుకున్న వ్యక్తుల ఫోన్ పే నెంబర్లు ఒకసారి చూడాలని, వారి జాతకాలు బయట పడతాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల్లో వ్యతిరేకత వచ్చే విధంగా ఇసుక మాఫియా వ్యవహరిస్తుందని, అధికారులు ఇసుక డంపింగ్ యార్డ్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఇసుక మొదలు పెట్టినప్పుడు నుండి కెమెరాలు తనిఖీ చేస్తే ఇంకా నిజాలు బయట పడతాయని ఆయన తెలియజేశారు. కొంతమంది ఇసుక క్వారీలోకి తన సొంత వాహనాలు వేసుకొని ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడే ఉంటున్నారని, వారికి సంపాదన లేకుంటే ఇక్కడ ఎందుకు ఉంటారని, అధికారులు తన సిబ్బందితో కలిసి అక్రమ ఇసుక రవాణా జరుపుతున్న హిటాచిలు అక్కడ ఎవరు పెట్టారో లోతుగా విచారించాలని ఆయన అన్నారు. ఒకటేసారి కోటీశ్వరు డు కావడానికి ఇసుకనే దోచుకునే మార్గాలను ఎన్నుకున్నా రని, వీళ్ళు చేసే పనికి మా ప్రభుత్వా నికి పూర్తిగా ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని, ఇసుక మాఫియా చేసేవారు ఎవరి వర్గీయులుగా ఉన్నారో ఒకసారి మండలంలో ఉన్న కూటమి ప్రజా ప్రతినిధులు అందరు గమనించాల ని ఆయన అన్నారు. సిద్ధవటం మండల అధికారులు ఇసుక మాఫియా లోతుగా విచారించాలనీ, వలస నాయకుల వలన టిడిపికి ఒరిగేది ఏమీ లేకపోయినా, వారి అవినీతి వలన పార్టీకి చెడ్డ పేరు వస్తుందనే ఆలోచనతోనే తాను అధికారులను మాఫియాకు అడ్డుకట్ట వేయాలని, టిడిపి పార్టీ కూడా అవినీతి చేసే నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను అని ఆయన తెలిపారు.

# గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి అందరూ సహకరించాలి

### రాష్ట్ర గిరిజన కమిషన్ సభ్యుడు వడిత్య శంకర్ నాయక్



పీలేరు మేజర్ న్యూస్ గిరిజనుల ఆర్థిక సామాజిక విద్యాపరంగా అభివృద్ధి చెందుటకు అధికారులు నాయకులు సమాజ సేవకులు తమ వంతు సహకారం అందించాలని మారుమూల గ్రామాలలో వారికి సామాజిక న్యాయం జరగడం వారిపై దౌర్జన్యాలు జరుగుతున్న గ్రామ పెద్దలు పట్టించుకోవడంలేదని రాష్ట్ర గిరిజన కమిషన్ సభ్యుడు వడిత్య శంకర్ నాయక్ తెలిపారు గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పీలేరు మండల స్థాయి అధికారుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా గిరిజనుల అభివృద్ధి ఎక్కడ పడిన గొంగళి అక్కడే అన్న చందాన ఉందని న్యాయపరంగా వారికి రావలసిన అన్ని అవకాశాలు రావడంలేదని ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గిరిజనుల అభివృద్ధికి ఎంత కృషి చేస్తున్నారని విద్యాసంస్థల్లో వసతి గృహాలలో విద్యార్థులు అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నారని అన్ని శాఖలలో మంజూరు చేస్తున్న నిధులలో ఆరు శాతం గిరిజనుల అభివృద్ధికి ఖర్చు చేయాల్సి ఉందని శంకర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బాలక్రిష్ణ మాట్లాడుతూ గిరిన తండాలలో తరచూ దాడులు నిర్వహిస్తూ సారా తయారీని అరికడుతున్నామని వారి ఉపాధి కల్పనకు ఉన్నత స్థాయి అధికారులతో సంప్రదించి వారి జీవనోపాధికి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఎమ్మార్వో భీమేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ప్రతినెల ఆఖరి నా గిరిజనులు ఎక్కువగా ఉన్న తాండాలలో గ్రామసభలు నిర్వహించి వారిలో చైతన్యం కల్పిస్తున్నామని వారు చెప్పే సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని తెలిపారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని తేజస్విని మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఎస్టి గురుకుల పాఠశాలలో వసతి గృహాలలో గిరిజన తండాలలో పర్యటించి సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి అధికారిని సుబ్బమ్మ, హాస్టల్ వార్డెన్స్ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# అన్నార్తుల కోసం ఏర్పాటు చేసిందే అన్న క్యాంటీన్

### ఎంఎల్ఏ ఆదినారాయణ రెడ్డి



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: జమ్మలమడుగులో అన్న క్యాంటీన్ ప్రారంభం బుధవారం ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభిం చడం జరిగింది. కార్యక్రమంలో జమ్మలమడుగు ఎం ఎల్ ఏ ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు అవసరం నిమ్మిత్తం జమ్మలమడుగు వచ్చినప్పుడు అందుబాటు ధరలు కేవలం ఐదు రూపాయలతో ఉదయం టిఫిన్, భోజనం, రాత్రి భోజనం అందించడం జరుగుతుందని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల యొక్క ఆహార భద్రత దృశ్య కనీస ధరలో ప్రజలకు భోజన వసతి కల్పించాలని హరే కృష్ణ మోమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ కడప వారి ఆధ్వర్యం లో అన్న క్యాంటీన్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అనంతరం జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేదల పక్షాన ఇప్పటికీ నిలిచి ఉంటుందని. సాధారణ ప్రజల ఆర్థిక పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని ప్రజలకు కావలసినటువంటి నిత్య ఆహార సదుపాయాలని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అన్న క్యాంటీన్ లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం రైస్, సాంబార్, దాల్, పెరుగు, ఆవకాయ, రాత్రిపూట కూడా భోజనం సదుపాయం అందించడం జరుగుతుందని తెలిపారు. క్యాంటీన్ ప్రారంభోత్సవంలో జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

# పేదవాడి కడుపు నింపడానికే అన్న క్యాంటీన్



బద్వేలు, మేజర్‌న్యూస్: బడుగు బలహీన వర్గాలైన నిరుపేదలకు పట్టెడు అన్నం పెట్టి కడుపు నింపడానికే అన్నా క్యాంటీన్లు అని టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డినిక మైదుకూరు రోడ్ లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవానికి గురువారం పాల్గొని ప్రారంభ ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో కూలి చేసుకుని కార్మికులు పేద ప్రజలు పట్టడం తినాలంటే వందల రూపాయలు వేచించా ల్సిన పరిస్థితి ఉన్నది అన్నారు. టిడిపి ప్రభుత్వం లో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీలను కచ్చ గట్టి గత వైసిపి ప్రభుత్వంలో నిరుపేదలైనటువంటి వారికి కడుపునిండా అన్నం పెట్టే అన్న క్యాంటీలను మూసి వెయ్యడం దారుణమన్నారు. పేద ప్రజలకు కడుపునిండా అన్నం అన్నం పెట్టాలని దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ పట్టణ ప్రాంతా లలో ఏర్పాటు చేశారున్నారు. పట్టణంలోని మైదుకూరు రోడ్డుప్రధాన రహదారి సమీపంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గోపవరం బద్వే ల్ రెవెన్యూ అధికారులు మరియు మునిసిపల్ సిబ్బంది టీడీపీ పట్టణ మున్సి పాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి పట్టణ కార్యదర్శి మిత్తి కాయల రమణ ఏసి యన్ ఎండి రాగిమాను ప్రతాప్ కుమార్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిజ్ఞకే పరిమితమైన స్వచ్ఛత హి- సేవా హే సేవ

### పాఠశాలలో కానరాని పరిశుభ్రత
### డ్రైనేజీ గుంతలను తలపిస్తున్న బాత్రూములు







ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: బొమ్మవరం గ్రామ పంచాయతీ నందు జిల్లా ఉన్నత పాఠశాల స్వచ్ఛత హి- సేవా హై కార్య క్రమాన్ని ప్రమాణానికి పరిమితం చేశారు ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛత పరిశుభ్రత గురించి దేశం ఎంత పెద్ద ఎత్తున నినాదాలతో స్వచ్ఛ భారత్ స్వచ్ఛతాహి సేవ హై పేరు ఏదైనా వ్యక్తిగత పరిశుభ్రత కుటుంబ పరిశుభ్రత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కార్యక్రమమే స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం అలాంటి కార్యక్రమాన్ని ప్రతిజ్ఞకే ప్రతి పరిమితం చేస్తూ జడ్పీహెచ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి మరుగుదొడ్లలో నీరు నిలచి కనీస వసతి బకెట్ జగ్గు కూడా లేకుండా మురుగునీటితో బాత్రూములు దుర్వాసన కొడుతూ దర్శనమిస్తూ ఉంటే అదేమీ పట్టనట్టు అధికారులు ప్రతిజ్ఞ చేయించి పబ్లిక్ సిటీకి పరిమిత మవుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాన్ని నీరుగారిస్తున్నారు తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు దీనిపైన స్పందించి బొమ్మవరం జిల్లా ఉన్నత పాఠశాలలోని మరుగుదొడ్లను మరమ్మత్తులు చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని కనీస సౌకర్యాలను కల్పించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ఈవోపీఆర్డి రామ్మోహన్ రెడ్డి టిడిపి నాయకులు గడ్డం చెంగల్‌రాజు పంచాయతీ సెక్రటరీ బాల సుబ్రమణ్యం సచివాలయం సిబ్బంది పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కబడ్డీ, ఖో ఖోలో మహాదేవపల్లె విద్యార్థులు విజయం

### మండల స్థాయి నుండి నియోజకవర్గ స్థాయికి ఎంపిక




చక్రాయపేట, మేజర్‌న్యూస్: మహదేవ పల్లె జిల్లా పరిషత్ పాఠశా లకు చెందిన విద్యార్థులు కబడ్డీ,ఖోఖో ఆటలలో విజయం సాధించి నియో జకవర్గ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెడ్మాస్టర్ తెలిపారు. మండల స్థాయిలో స్టూడెంట్ గేమ్ ఫెడరేషన్‌లో కబడ్డీ, ఖోఖో పోటీల్లో విజయం సాధించారని హెడ్మాస్టర్ రవికుమార్ తెలిపారు చదువుతోపాటు విద్యా ర్థులు క్రీడల్లో కూడా మక్కువ చూపే రాణించాలని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పిఈటీ ఓబులేసు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయాలలో రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలి

### - దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : ఆలయాలలో రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్ తెలిపారు.గురువారం మండలంలోని చిప్పిలి గ్రామంలో వెలసిన అయ్యప్ప దేవస్థానంలో పూజాకార్యక్రమంలో పాల్గొని అనంతరం గత సంవత్సరం నుంచి రికార్డులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సీజన్ అయ్యప్ప మాలలు భక్తులు పట్ల పూజారి ఎలా నేర్చుకోవాలి, సూచించిన సలహాలు ఇచ్చారు.అనంతరం మడికయల శివాలయంలో కూడా రికార్డులు తనిఖీ చేసి సూచనలు,సలహాలు ఇచ్చారు.దేవస్థానాలకి వచ్చే భక్తులకు ఇటువంటి ఇబ్బందులు లేకుండా అన్నిఏర్పాట్లు చేసి ఉంచాలని,ప్రతి ఒకటి రికార్డ్ జమ రికార్డు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు.అనంతరం ఈఓ రమణ మాట్లాడుతూ ప్రతినిత్యం ఆలయాల్లో పరిశుభ్రంగా ఉంచాలని, డస్ట్ బిన్లు, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకునే చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కార్తీక్, ఆనంద నాయుడు, హేమంత్, నాగరాజు, కేశవ, నాగార్జున పాల్గొన్నారు.

## సంచలన వ్యాఖ్యలు చేసిన ఎంపీ మిథున్ రెడ్డి



రాజంపేట, మేజర్ న్యూస్ వైసీపీలో ప్రస్తుతం రాజీనామాల పర్వం కొనసాగు తుంది. ఇప్పటికే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పార్టీకి గుడ్ బై చెప్పి జనసేనలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే వారిని ఉద్దేశించి ఎంపి మిథున్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బ్రోకర్లు, స్క్రాప్ మొత్తం పార్టీని విడిచిపెట్టి వెళ్లిపోవడం మనకి చాలా మంచిది. కార్యకర్తలను చూస్తుంటే నాకు ధైర్యం మరింత రెట్టింపు అవుతుందని గురువారం ఒక ప్రకటన ద్వారా రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి పేర్కొన్నారు.

## నేడు చిన్నమండెంలో ప్రజా దర్బార్

చిన్నమండెం మేనేజర్ న్యూస్ మండలంలోని సచివాలయం-2లో శుక్రవారం అనగా నేడే ప్రజా దర్బార్ కార్యక్రమం జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరుగుతుందని ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో రవాణా క్రీడ, యువజన శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి నేడు 10 గంటల నుండి రెండు గంటల వరకు ప్రజా దర్బార్ కార్యక్రమలో ప్రజల సమస్యలపై సమావేశం జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు మండలంలోని ప్రతి ఒక్కరూ తమ సమస్యలు ప్రజాదర్బార్ కార్యక్రమంలో పరిష్కరించుకోవలసినదిగా వారు కోరారు.

# ప్రకృతి వ్యవసాయంలో - ఘన జీవామృతం తయారీ

### ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైమర్ భాస్కర్ రెడ్డి




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం చంద్రగిరి గ్రామపంచాయతీలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతు సాధికారక సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ ఆశయాలతో రైతు మహమ్మద్ బాషా కు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ఘనజీవామృతం తయారీ చేయడం జరిగింది. 100 కేజీల ఆవు పేడను తీసుకొని 2 కేజీల పప్పు దినుసుల పిండి,2 కేజీల నల్ల బెల్లం,తగినంత మూత్రం, గుప్పెడు పుట్ట మట్టి తీసుకుని అన్నింటినీ బాగా కలిసేలా కల తిప్పడం జరిగింది. వీటిని పిడకలగా చేసి నీడన వారం రోజులు ఆరబెట్టున తర్వాత ఘన జీవామృతం తయారవుతుంది. తయారైన ఘనజీవామృతాన్ని ఏ పంటకైనా పంట పెట్టే ముందు పంట పెట్టిన తర్వాత మొక్కకు అందించడం వలన భూమి సారవంతమై మొక్కకు అన్ని రకాల పోషకాలు తీసుకొని మంచి పంట దిగుబడి వస్తుందని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో సి డి ఐ సుభాని, ఐ సి ఆర్ పి ప్రవీణ, లక్ష్మీదేవి, జయలత, ప్రమీల బాయ్, ముని లక్ష్మి పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్న సీఎం చంద్రబాబు

## నేటితో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు

### పాలకొండు రాజశేఖర్ రెడ్డి



అట్లూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా పాలన నేటితో వంద రోజులు పూర్తయిన సందర్భంగా నేటి దినపత్రిక సూర్య విలేకరితో ఎన్నారై టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖరరెడ్డి చరవాణిలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశంసించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన100 రోజుల్లో ఎన్నో సమస్యలను అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావించి ప్రభుత్వ ప్రతిష్టను పెంపొందించేలా తనదైన శైలిలో సీఎం నారా చంద్రబాబు నాయుడు దూసుకెళ్తున్నారని కొనియాడారు రాష్ట్రం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలకు ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నారని అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ఎప్పుడు లేని విధంగా వృద్ధులకు వికలాంగులకు ఇస్తున్నటువంటి పెన్షన్ ను వృద్ధులకు 3000 రూపాయల నుండి ఒకేసారి 1000రూ పెంచి 4000.రూతో పాటుగా మొదటి నెలలోనే 7000 రూపాయలు పెన్షన్ ను ఇవ్వడం అనేది దేశ చరిత్రలో ఒకే రోజున 65.18 లక్షల మందికి ఇంటి ఇంటికి వెళ్లి సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయడం రాష్ట్రంలో సంక్షేమానికి ఒక చరిత్రగా మిగిలిపోయిందని వికలాంగులకు ఒకేసారి 3000 రూ. పెంచి 6000 రూపాయలు పెన్షన్ ఇస్తున్నారని సూపర్ సిక్స్ హామీలల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే విధంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారని, 16,437మెగా డీఎస్సీ పోస్టులను ప్రకటించడం ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు ఇవ్వడం పేద ప్రజలకు 5రూ.లకే భోజనం పెట్టి వారి ఆకలిని తీర్చడానికి దాదాపు నెల రోజుల్లో 100 అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని ఇటీవల రాష్ట్రంలో విజయవాడలో కురిసిన వానలకు వరద నీటి ప్రవాహానికి నిర్వాసితులైన ప్రజలు విలవిలాడుతుంటే సీఎం చంద్రబాబు నాయుడు 10 రోజులపాటు బస్సులోనే ఉంటూ నిద్రాహారాలు మాని ప్రజలను ఓ తండ్రిలా కాపాడారని పేర్కొన్నారు సూపర్ సిక్స్ పథకాల హామీల్లో భాగంగా దీపావళి నుండి మహిళలకు ప్రతి కుటుంబానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్రంలో మహిళలందరూ కూడా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఇలానే ప్రతి ఒక్క పథకం మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కూడా కూటమి ప్రభుత్వం అమలు చేసి నిలబెట్టుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు మరి ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో విజయవాడలో వరదలు వచ్చినప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఉండటం అనేది ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

# పరిశుభ్రత వాతావరణం ఎంతో ముఖ్యం

వేంపల్లె, మేజర్‌న్యూస్: పరిశుభ్రత వాతావరణం ఎంతో ముఖ్యమని ఆర్కేవ్యాలీ ఎన్ఎస్ఎస్-8 ప్రోగ్రాం అధికారిణి జీ.అపర్ణ పేర్కొన్నారు. గురువారం ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న చెత్తాచెదారాన్ని, ప్లాస్టిక్ వ్యర్థాలను విధ్యార్థులు తొలగించారు. శుభ్రత వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని, అందుకు పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కె.మధుసూదన, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.




# విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందిద్దాం

### జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : శాస్త్రీయ సమాజ నిర్మాణం కోసం కృషి చేద్దామని జన విజ్ఞాన వేదికజిల్లా ప్రధాన కార్యదర్శి బాలబయన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు దేవ దత్తం పిలుపునిచ్చారు .గురువారం పోరుమామిళ్లలోని గ్రంథాలయములో జే.వి.వి సీనియర్ నాయకులు ఇన్నయ్య, దాదా పీర్ ల ఆధ్వర్యంలో జె వి వి కార్యకర్తల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల ,కలసపాడు, కాశినాయన మండలాల్లో జన విజ్ఞాన వేదికను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.సెప్టెంబర్ నెల 25న పాఠశాల స్థాయిలో జరిగే చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులలోశాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు చెకుముకి పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఆయా మండలాలలోని ప్రధానోపాధ్యాయులు,కరెస్పాండెంట్లు, సైన్సు ఉపాధ్యాయులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు శ్రీరాములు, గఫార్, దాదా పీర్, ఖాసీం వల్లి, గురయ్య,రఫీ,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.